ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
నవంబరు 26, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

# టిడిపికి పూర్వ వైభవం సాధ్యమేనా?

### టిఆర్ఎస్ లో ఇమడలేకపోతున్న మాజీ టిడిపి నేతలు

### రానున్న ఎన్నికల్లో టికెట్లపై ఆశలు గల్లంతు...

### ఇతర పార్టీల వైపు చూస్తున్న పలువురు మాజీ టీడీపీ సీనియర్లు

### ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్న టిడిపి

**( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వవైభవ సాధ్యమేనా?, టిడిపి పాత కాపులంతా ఆ పార్టీ గూటికి తిరిగి చేరే అవకాశం ఉందా?? అంటే అవుననే వాదనలే వినిపిస్తున్నాయి. టిడిపిని వీడి టిఆర్ఎస్ లో చేరిన పలువురు ప్రస్తుతం ఆ పార్టీలో ఇమడ లేక పోతున్నారు. ప్రత్యామ్నాయ కోసం పక్క పార్టీల వైపు చూస్తున్నారు. తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును నియమించిన తర్వాత, తెలంగాణలోనూ టిడిపి పుంజుకునే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు విశ్లేస్తున్నారు . టీడీపీ వీడి టిఆర్ఎస్ లో చేరిన మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, ప్రస్తుతం కాంగ్రెస్ లో కొనసాగుతున్న నాగం జనార్దన్ రెడ్డి, తాండూరు నుంచి రానున్న ఎన్నికల్లో టికెట్ లభించే అవకాశాలు లేని పట్నం మహేందర్ రెడ్డి, సీనియర్లు రేవూరి ప్రకాశ్ రెడ్డి, తీగల కృష్ణారెడ్డి...ఇలా పలువురిని టిడిపిలో చేరేలా పార్టీ నాయకత్వం ఒప్పించగలిగితే రాష్ట్రంలో తిరిగి పుంజుకునే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. టీడీపీ మాజీ సీనియర్ల కు రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ టికెట్ లభించే అవకాశాలు ఎంత మాత్రం కనిపించడం లేదు. సిట్టింగులకే టికెట్లు ఇస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీతో, టిడిపి మాజీ సీనియర్లకు టికెట్ ఆశలు గల్లంతయ్యాయి. రాజకీయ జీవిత చరమాంకంలో ఉన్న వీరంతా, రానున్న ఎన్నికలే తమకు చివరి ఎన్నికలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని, ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లాలని యోచిస్తున్నారు. అయితే పార్టీ టికెట్ ఇవ్వకపోతే తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళన వారిలో కనిపిస్తుంది. టిఆర్ఎస్ లో పార్టీ టికెట్ దక్కే అవకాశాలు లేని వారిని గుర్తించి, టిడిపి వైపు ఆకర్షించడానికి పార్టీ నాయకత్వం ప్రయత్నాలు చేస్తే ఫలించే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. తెలంగాణ రాజకీయాలలో ప్రస్తుతం శూన్యత ఉన్న మాట నిజమేనని, దాన్ని భర్తీ చేయాలంటే గతంలో ఘనీయంగా బీసీ ఓటు బ్యాంకు కలిగి ఉన్న టిడిపి తో సాధ్యమవుతుందన్నారు . రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ నాయకత్వలేమితో కొట్టుమిట్టాడుతుండగా, బిజెపి ఆశించిన స్థాయిలో ప్రజా ధరణను చూరగొనడం లో విఫలమవుతుందన్నారు. ఈ నేపథ్యంలో, టిడిపి పాత కాపులంతా, ఆ పార్టీ గూటికి చేరితే తెలంగాణలో టిడిపి పూర్వ వైభవాన్ని సాధించడం పెద్ద కష్టమేమి కాక పోవొచ్చు నని రాజకీయ పరిశీలకులు విశ్లేషస్తున్నారు.

# కేంద్రం ఆంక్షలపై అసెంబ్లీలో తీర్మానం

### రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వాలంటూ కేంద్రానికి తీర్మానాన్ని పంపాలని నిర్ణయం

- **సతాయిస్తున్న కేంద్రంపై సుప్రీంలో కేసు యోచన**
- **బిల్లుల విషయంలో గవర్నర్ తీరుపైనా తీర్మానం?**

రాష్ట్ర అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎండగడుతూ, రాష్ట్రానికి వివిధ మార్గాల కింద రావాల్సిన నిధులను డిమాండ్ చేస్తూ.. ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టనుంది. అప్పులపై కేంద్ర సర్కారు విధించిన ఆంక్షల కారణంగా రూ.40 వేల కోట్ల మేర నష్టపోయామని, ఇది రాష్ట్ర అభివృద్ధికి విఘాతంగా మారిందని విమర్శించనుంది. 14, 15 ఆర్థిక సంఘాలు చేసిన సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లను విడుదల చేయడం లేదని ఎండగట్టనుంది. అంతేకాదు.. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వకుండా సతాయిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై సుప్రీం కోర్టులో కేసు వేయాలని కూడా యోచిస్తున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ తీరును ఎత్తిచూపడానికి డిసెంబర్‌లో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే.. కేంద్రం ఆంక్షలతో నష్టపోతున్నామంటూ కేవలం కన్నీళ్లు కార్చి ఊరుకుంటే సరిపోదని, అసెంబ్లీ వేదికగా ప్రజాప్రతినిధులు మాట్లాడిన అంశాలను తీర్మానం రూపంలో కేంద్రానికి పంపాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇదే కాదు... కేంద్ర పన్నుల్లో వాటా రూపంలో రాష్ట్రానికి 41 శాతం మేర నిధులు రావాల్సి ఉండగా.. ప్రత్యేక సెస్‌ల విధింపుతో రాష్ట్రాల వాటాను 29 శాతానికే పరిమితం చేస్తోందని రాష్ట్ర సర్కారు చాలాకాలంగా విమర్శిస్తోంది. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు సీఎం కేసీఆర్, ఆర్థిక

- మిగతా 2వ పేజీలో

**విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?**

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి,
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి
**ఉప్పల వెంకటేష్**
నెట్ వర్క్ ఇంచార్జ్
**9949222450**



# హైవేకు గండి!

### ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారికి అధికార పార్టీ కీలక నేత మోకాలడ్డు

**ఖమ్మం శివారులో అలైన్‌మెంట్ మార్చాలంటూ అధికారులపై ఒత్తిళ్లు**

**ఆయన అనుయాయుల భూములు పోతుండడమే ఇందుకు కారణం**

**ఇప్పటికే ఓసారి రద్దయి మంజూరైన హైవే.. ఇప్పుడు మళ్లీ రద్దు ప్రమాదం**

అది ఖమ్మం నుంచి విజయవాడకు నిర్మించనున్న జాతీయ రహదారి! ఖమ్మం కొత్త కలెక్టరేట్ సమీపం నుంచి నిర్మించనున్న ఈ హైవే ఆ జిల్లాలో 60 కిలోమీటర్లు ఉంటే.. ఏపీలో కేవలం 30 కిలోమీటర్లు ఉండనుంది! కేంద్రం దీనిని మంజూరు చేసింది! రూ. 1,800 కోట్లతో కేంద్రమే నిర్మిస్తోంది! ఇది పూర్తయితే కేవలం 70–80 నిమిషాల్లోనే ఖమ్మం నుంచి విజయవాడ చేరుకోవచ్చు! ఇప్పటికే రెండు విడతల్లో భూ సేకరణ కూడా పూర్తయింది! మూడో విడత ఖమ్మం శివారులో భూ సేకరణకు

- మిగతా 2వ పేజీలో

యాదాద్రి జిల్లాలోని మండల రిపోర్టర్లుగా
పని చేయాలనే ఉత్సహావంతులు సంప్రదించండి
**గణేష్ సాగర్.**
యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
**9908710655**

రంగారెడ్డి జిల్లా పరిధిలోని మండల
విలేకరులుగా పనిచేయుటకు
ఉత్సాహం ఉన్న వారు... సంప్రదించండి
**సంగిశెట్టి ధనుంజయ్**
రంగారెడ్డి జిల్లా రూరల్ స్టాఫ్ రిపోర్టర్
**918074058200**

# ఐటీ అధికారి రత్నాకర్ కేసు విచారణపై స్టే

-2లో

-2లో

# ముస్లిం మైనార్టీ రిజర్వేషన్లపై అపోహలు వద్దు

హోంమంత్రి
మహమూద్ అలీ

# పక్కా ప్రణాళికతోనే.. మల్లారెడ్డి ఆస్తులపై దాడులు

**ముందు ఐటీ శాఖ నాలుగైదు నెలల ప్లానింగ్**

**ఆ విద్యాసంస్థల్లో ఉద్యోగులుగా ఐటీ సిబ్బంది**

**తనిఖీలకు కొద్ది రోజుల ముందు రాజీనామాలు**

**గుట్టుమట్లన్నింటినీ రాబట్టి.. ఆపై తనిఖీలు**

-2లో

# 2002లోనే గుణపాఠం చెప్పాం

కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గతంలో సంఘ విద్రోహ శక్తులు గుజరాత్‌లో హింసకు పాల్పడేవని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆరోపించారు. అయితే 2002లోనే వారికి గట్టి గుణపాఠం నేర్పించిన తర్వాత ఇలాంటి కార్యకలాపాలకు స్వస్తి పలికారన్నారు. మతపరమైన హింసకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బీజేపీ గుజరాత్‌లో శాశ్వత శాంతిని నెలకొల్పిందన్నారు. ఖేడా జిల్లాలోని మహుధా పట్టణంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. “కాంగ్రెస్ హయాంలో(1995కి ముందు) గుజరాత్‌లో మతపరమైన అల్లర్లు విపరీతంగా జరిగేవి. వివిధ వర్గాలు, కులాలకు చెందిన ప్రజలు ఘర్షణకు దిగేలా కాంగ్రెస్ ప్రేరేపించేది. ఈ గొడవల ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును బలోపేతం చేసుకొని, సమాజంలో ఒక పెద్దవర్గానికి తీరని అన్యాయం చేసింది. ఆ పార్టీ నుంచి సుదీర్ఘకాలంగా తమకు లభించిన మద్దతుతో నేరస్థులు హింసను అలవాటుగా మార్చుకున్నారు. 2002 అల్లర్లకుఇదే కారణం” అనిఆయన పేర్కొన్నారు.

### న్యాయ సమీక్షకు ఏ చట్టం అతీతం కాదు

ప్రార్థనా స్థలాల చట్టం-1991పై అమిత్ షా మాట్లాడుతూ, ఏ చట్టమైనా న్యాయ సమీక్షకు నిలబడాల్సిందేనన్నారు. దీనికి ఏ చట్టం అతీతం కాబోదన్నారు. ఢిల్లీలో నిర్వహించిన టైమ్స్ నౌ సదస్సులో ఆయన ప్రసంగించారు. అయోధ్య తీర్పు తర్వాత మరికొన్ని వివాదాలు తెరపైకి వచ్చాయని, 1991లో చేసిన చట్టాన్ని కూడా కొందరు సవాలు చేశారన్నారు. అవన్నీ ఇప్పటికీ వివాదంలో ఉన్నందున వాటిపై తాను బహిరంగంగా చర్చించకూడదన్నారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వానికి చట్టాన్ని మార్చే ఉద్దేశం ఉందా అనే విషయమై మాట్లాడుతూ... కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు పంపిందని, దానిపై కేంద్రం త్వరలో తన వైఖరిని వెల్లడిస్తుందని చెప్పారు. ఇక గుజరాత్ ఎన్నికల్లో తమ పార్టీకి, కాంగ్రెసకు మధ్యే పోటీ ఉంటుందని, అత్యధిక సీట్లు, ఓట్ల శాతంతో తమ రికార్డులు తామే బద్దలు కొడతామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఈ రాష్ట్రంలో 129 సీట్లు గెలుచుకున్నామని, ఈసారి అంతకంటే ఎక్కువ స్థానాలు గెలుస్తామన్నారు. బీజేపీ భావజాలం మాత్రమే దేశాన్ని ముందుకు తీసుకువెళ్తుందన్నారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌తో పాటు ఢిల్లీ ఎంసీడీ ఎన్నికల్లో కూడా విజయం తామే సాధించనున్నామన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలుకు బీజేపీ కట్టుబడి ఉందని అమిత్ షా స్పష్టం చేశారు.

# కేంద్రం ఆంక్షలపై అసెంబ్లీలో తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇది రాష్ట్రాలకు రాజ్యాంగపరంగా రావాల్సిన వాటా అని, అయినా.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను దగా చేస్తోందని ఆరోపిస్తున్నారు. దీనిపైనా సభలో చర్చించనున్నారు.

### విభజన చట్టం ప్రకారం రావాల్సినవీ..

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం.. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం కింద రాష్ట్రానికి ఏటా రూ.450 కోట్ల చొప్పున మూడేళ్లకు రూ.1,350 కోట్లు రావాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. వీటిని విడుదల చేయాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోవట్లేదని విమర్శిస్తున్నాయి. ఇక, 14వ ఆర్థిక సంఘం రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.315.32 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ.502.61 కోట్లు.. మొత్తం రూ.817.93 కోట్ల గ్రాంటును ఇవ్వాలని సిఫారసు చేసినా ఇవ్వట్లేదని అధికారులు చెబుతున్నారు. పన్నుల పరిహారం కింద మరో రూ.723 కోట్ల గ్రాంటును తెలంగాణకు ఇవ్వాలంటూ 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిందని.. ఆ నిధులను కూడా కేంద్రం విడుదల చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇలా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఎన్ని రావట్లేదో.. అప్పులపై విధించిన ఆంక్షల కారణంగా నష్టపోయిందెంతో.. ఆ వివరాలన్నీ పొందుపరిచి అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తీర్మాన కాపీని కేంద్ర ప్రభుత్వానికి పంపించనుంది. ఆ తర్వాత కూడా కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోతే.. మోదీ సర్కారును తూర్పారబట్టాలని నిర్ణయించింది. దీనిపై సుప్రీం కోర్టులో కేసు వేయడానికి సంబంధించి.. ప్రభుత్వ పెద్దలు న్యాయ నిపుణులను సంప్రదిస్తున్నారు.

### గవర్నర్ తీరుపైనా?

ప్రభుత్వ బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపని అంశంపైనా మరో తీర్మానాన్ని అసెంబ్లీలో పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ఎనిమిది బిల్లులను ఆమోదించి, గవర్నర్ సమ్మతి కోసం పంపిన సంగతి తెలిసిందే. ఇందులో ఒక్క జీఎస్టీ సవరణ బిల్లును మాత్రమే ఆమోదించిన గవర్నర్ మిగతా 7 బిల్లులనూ అప్పట్నుంచీ పెండింగ్‌లోనే పెట్టారు. ఇది ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం.. బిల్లుల ఆమోదానికి ఎలాంటి గడువూ లేకపోవడంతో గవర్నర్ వాటిని దీర్ఘకాలికంగా పెండింగ్‌లో పెడుతున్నారని రాష్ట్రప్రభుత్వం వాపోతోంది. ఆర్టికల్ 200లో ఉన్న ‘యాజ్ సూన్ యాజ్ పాసిబుల్’ అనే పదాన్ని తొలగించి, 30 రోజుల గడువు పెట్టేలా రాజ్యాంగాన్ని సవరించాలని కోరుతోంది. ఈ గడువును విధిస్తూ రాజ్యాంగాన్ని సవరించాలనే డిమాండ్‌తో మరో తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదింపజేసుకుని.. దాన్ని కూడా కేంద్రానికి పంపాలని రాష్ట్ర సర్కారు యోచిస్తోంది.

# సమస్యలపై ఉక్కు పిడికిలి!

సమస్యలపై ఉక్కుపిడికిలి బిగించడానికి, ఉద్యోగుల ఐక్యతను చాటడానికి బెజవాడలో తలపెట్టే మహాసభకు తరలి రావాలని ఉద్యోగులకు ఏపీ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ వైవీ రావులు పిలుపునిచ్చారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులంతా సంఘటితంగా ఉన్నారనే సందేశాన్ని ప్రభుత్వానికి పంపి, సమస్యల పరిష్కారంపై ఒత్తిడి తెద్దామని అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఏపీ రెవెన్యూ భవన్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం ‘ప్రథమ రాష్ట్ర మహా జనసభ’ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు శనివారానికే విజయవాడ చేరుకోవాలన్నారు. ఉదయం 9 గంటలకు లెనిన్ సెంటర్ నుంచి వేలాది మంది ఉద్యోగులతో ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ర్యాలీ ఏలూరు రోడ్డు మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రానికి చేరుకుంటుందన్నారు. తమ్మలపల్లి కళాక్షేత్రంలో మహా జనసభలు జరుగుతాయని చెప్పారు. ఈ సభల్లో సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్టు తెలిపారు. ప్రతి జిల్లా నుంచి స్థానికంగా, శాఖాపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, ఉద్యోగుల అభిప్రాయాలు సేకరించనున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తీర్మానాలు చేస్తామన్నారు. మహాసభల్లో కొత్తగా రాష్ట్ర స్థాయిలో ఏర్పాటవుతున్న ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం(ఏపీజీడబ్ల్యూఎసఈడబ్ల్యూఈవో) లోగోను ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. ఇది ఏపీ జేఏసీ అమరావతికి అనుబంధంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకుంటామన్నారు.

# హైవేకు గండి!

(మొదటి పేజీ తరువాయి)

ఆటంకాలు ఎదురవుతున్నాయి! మొత్తం హైవే నిర్మాణంలోనే ప్రతిష్టంభన నెలకొంది! పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి! ఇప్పటికే ఒకసారి రద్దయి వచ్చిన హైవే మళ్లీ రద్దవుతుందా!? అన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. ఇందుకు కారణం.. జిల్లాలో చక్రం తిప్పుతున్న అధికార పార్టీకి చెందిన కీలక నేత భూ సేకరణకు అడ్డు పడుతుండడమే! తన, తన అనుయాయుల భూముల్లోంచి వెళ్లే హైవే అలైన్‌మెంట్‌ను మార్చాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తుండడమే! ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం మీదుగా ఐదు జాతీయ రహదారులు మంజూరయ్యాయి. అవి.. ఎన్‌హెచ్ 365 బిడి నంబర్‌తో సూర్యాపేట నుంచి ఖమ్మం వరకూ 60 కిలోమీటర్లుబీ ఖమ్మం నుంచి కోదాడ (ఎన్‌హెచ్ 365ఏ) వరకూ 40 కి.మీబీ ఖమ్మం నుంచి దేవరపల్లికి (ఎన్‌హెచ్ 365 బిజి గ్రీన్‌ఫీల్డ్ హైవే) 168 కి.మీబీ వరంగల్ టు ఖమ్మం (ఎన్‌హెచ్ 163జీ) 108 కిలోమీటర్లుబీ ఖమ్మం నుంచి విజయవాడ (ఎన్‌హెచ్ 163జీ) వరకూ 90 కిలోమీటర్లు. వీటిలో కొన్ని రహదారుల నిర్మాణ పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయి.

అయితే, ఖమ్మం- విజయవాడ హైవేకు గతంలోనే కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ, వివిధ కారణాలతో అప్పట్లో అది కాస్తా రద్దయింది. జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి చొరవ తీసుకోవడంతో భారత్‌మాల ప్రాజెక్టులో భాగంగా కేంద్రం మళ్లీ అంగీకారం తెలిపింది. ఈ హైవే ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం, చింతకాని, కొణిజర్ల, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాల మీదుగా ఏపీకి అనుసంధానం కానుంది. ఖమ్మం కొత్త కలెక్టరేట్ సమీపం నుంచే కొత్త హైవేను ప్రతిపాదించారు. దాంతో, హైవేకు, కలెక్టరేట్‌కు అనుసంధాన రోడ్డును నిర్మించాలని కూడా నేషనల్ హైవే నిర్ణయించింది. ఇప్పుడు ఈ జాతీయ రహదారి రాజకీయ చక్రబంధంలో చిక్కుకుంది. ఈ హైవే కారణంగా ఖమ్మం

ఖమ్మం
खम्मम
KHAMMAM



శివారులో అధికార పార్టీలో కీలక నేతకు చెందిన అనుయాయుల భూములు భూ సేకరణలో పోనున్నాయి. హైవే నిర్మాణానికి మొత్తం మూడు గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేయాల్సి ఉంది. ఇప్పటికే రెండు నోటిఫికేషన్లు విడుదల చేశారు. ఆ మేరకు భూ సేకరణ కూడా పూర్తయినట్లు సమాచారం. మూడో గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఖమ్మం శివారులో భూమిని సేకరించాల్సి ఉంది. కీలక నేత మోకాలడ్డడంతో ఇక్కడ నోటిఫికేషన్, భూ సేకరణ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. అలైన్‌మెంట్ మార్చాలంటూ సదరు నేత అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఫలితంగా హైవే పనుల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించకపోతే మొత్తం ప్రాజెక్టే రద్దయ్యే అవకాశాలున్నాయన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇందుకు ఖమ్మం నుంచి కోదాడకు హైవే ఉండడం, కోదాడ నుంచి విజయవాడకు ఇప్పటికే నేషనల్ హైవే ఉండడమే కారణంగా చెబుతున్నారు.

### రింగ్ రోడ్డు భారమూ కేంద్రానిదే!

ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. ఈ మేరకు ప్రత్యేకంగా జీవో కూడా జారీ చేసింది. ఇందుకు దాదాపు రూ.280 కోట్లు ఖర్చవుతుందని అంచనా కూడా వేసింది. ప్రస్తుత అంచనా ప్రకారం ఇందుకు రూ.800 కోట్ల నుంచి వెయ్యి కోట్ల వరకూ ఖర్చవుతుందని అంచనా. కానీ, ఖమ్మం మీదుగా కేంద్రం మంజూరు చేసిన ఐదు జాతీయ రహదారుల కారణంగా ఇక్కడ సహజంగానే రింగ్ రోడ్డు ఏర్పడుతోంది. ఖమ్మం-విజయవాడ, ఖమ్మం-దేవరపల్లి, వరంగల్-ఖమ్మం, సూర్యాపేట-ఖమ్మం రహదారులతోపాటు బైపాస్ రోడ్డును కూడా జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగానే చేపట్టనున్నారు. దాంతో, రాష్ట్ర ప్రభుత్వంపై ఎటువంటి భారం లేకుండానే ఇక్కడ రింగ్ రోడ్డు పూర్తి కానుంది. ఇన్ని రకాల ప్రయోజనాలున్న ఈ హైవే నిర్మాణానికి సహకరించాల్సిన స్థానిక ప్రజా ప్రతినిధి ఆటంకాలు కల్పించడం ఇప్పుడు తీవ్రస్థాయిలో చర్చనీయాంశమవుతోంది.

# పక్కా ప్రణాళికతోనే.. మల్లారెడ్డి ఆస్తులపై దాడులు

రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి నివాసం.. ఆయన విద్యా సంస్థలు.. కుటుంబ సభ్యులు.. బంధువుల ఇళ్లలో దాడులకు ముందు ఐటీ శాఖ అధికారులు భారీ కసరత్తే చేశారు! పక్కా ప్రణాళిక ప్రకారం సమాచారాన్ని.. గుట్టుమట్లను సేకరించి మరీ తనిఖీలకు సిద్ధమయ్యారు!! విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. కేజీ నుంచి పీజీ వరకు పదుల సంఖ్యలో మల్లారెడ్డి విద్యా సంస్థలు ఉండటంతో ఆదాయపన్ను శాఖ అధికారులు దానిపైనే ప్రధానంగా దృష్టి సారించారు. ఆయా విద్యాసంస్థల్లో నియామకాలను అవకాశంగా మలచుకుని.. ప్రత్యేకంగా కొందరు అధికారులను వాటిలో సిబ్బందిగా చేర్పించారు. ఒకర్నో, ఇద్దరినో కాదు.. చాలా మందిని ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో భాగం చేశారు. ఆ విద్యాసంస్థల్లో ఎక్కడ, ఏ విభాగంలో చేరితే పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందో గుర్తించే కసరత్తు పూర్తిగా చేశాకే వారిని రంగంలోకి దింపారు. తొలుత కిందిస్థాయి సిబ్బందిని ఆ విద్యాసంస్థల్లో చేర్చారు. వాటి పని తీరు.. వాటిని నిర్వహించే విధానం.. వాటిల్లో అనుసరించే పద్ధతుల మీద ఆరా తీయడంతో పాటు పలు విషయాల మీద అవగాహన పెంచుకున్నారు. గుట్టుమట్లన్నీ సేకరించడం పూర్తయ్యాక, సోదాలకు కాస్త ముందు.. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వారంతా కిందిస్థాయి సిబ్బంది కావటంతో ఎవరికీ ఎలాంటి సందేహం రాలేదని సమాచారం. పద్ధతిగా సోదాలు..ముందే వివరాలన్నీ తెలుసుకోవడంతో.. మల్లారెడ్డి నివాసం, విద్యాసంస్థల్లో ఐటీ తనిఖీలు మొత్తం ఒక క్రమపద్ధతిలో సాగాయి. సిబ్బందిలో ఎవరిని ప్రశ్నించాలనే విషయంపైనా ఐటీ శాఖ అధికారులు పూర్తి స్పష్టతతో వ్యవహరించారని తెలుస్తోంది. అంతేకాదు.. తనిఖీల సమయంలో ఎవరితో ఎలా వ్యవహరించాలన్న దానిపైనా పక్కా హెూంవర్కు చేశారని చెబుతున్నారు.

### సీటు ఇవ్వనందువల్లే?

ఆదాయపన్ను శాఖకు చెందిన ముఖ్య అధికారుల్లో ఒకరు మంత్రి మల్లారెడ్డి విద్యా సంస్థల్లో మెడికల్ సీటు ఆడ్మిషన్ కోసం వెళ్లినప్పుడు చోటు చేసుకున్న పరిణామాలే.. తనిఖీల తీవ్రత ఎక్కువగా ఉండటానికి కారణమయ్యాయనే ప్రచారం కూడా జరుగుతోంది.

# వడ్డెర సంక్షేమ కమిటీ డైరెక్టర్ గా డేరింగుల కృష్ణ

ఎల్బీనగర్, వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా వడ్డెర సంక్షేమ కమిటీ డైరెక్టర్ గా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్ కు చెందిన అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డేరింగుల కృష్ణను నియమిస్తూ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించనుండగా, డైరెక్టర్లుగా జిల్లాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు వ్యవహరిస్తారు. ఈ కమిటీ లో నామినేటెడ్ డైరెక్టర్లుగా నలుగురు ఎంపిక చేయనుండగా, అందులో డేరింగుల కృష్ణకు చోటు దక్కింది. ఈ సందర్భంగా డేరంగుల కృష్ణ మాట్లాడుతూ వడ్డెరల సంక్షేమం కోసం తనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. ప్రతి వడ్డెర కులస్తునికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిల వెంటనే విడుదల చేయాలి

### టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి

హైదరాబాద్, వార్త మిర్రర్ : రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ , స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి ఆరోపించారు . హైదరాబాద్ లో శుక్రవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తోందని విమర్శించారు . దీనివల్ల నిరుపేద , మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు . స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ . 3,200 కోట్లను పెండింగ్ లో ఉంచడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిరుపేద విద్యార్థులను ఫీజులు చెల్లించాలంటూ తీవ్రంగా వేధిస్తున్నాయని తెలిపారు . కోర్సు పూర్తి అయిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వెళ్లడం కోసం తమ సర్టిఫికెట్లను ఇవ్వాలని కాలేజీ యాజమాన్యాలను అడిగితే ఫీజు రీయింబర్స్ మెంట్ రాలేదని , కాబట్టి ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యాలు చెబుతున్నాయనీ, ఈ కారణంగా నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేక తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తూ తీవ్ర మానసిక ఆవేదనకు గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో బీటెక్ , బిఈ , ఎంటెక్ , ఎంబీఏ , ఎంసీఏ , తదితర కోర్సులను పూర్తి చేసినప్పటికీ విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లను ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని తెలిపారు . గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోని ఉమ్మడి రాష్ట్రంలో ఇంజనీరింగ్ , మెడిసిన్ , డిగ్రీ , పీజీ , ఐఐటి వంటి తదితర కోర్సులకు ఫీజులను మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేదని శేర్ నర్సారెడ్డి గుర్తు చేశారు . విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ , స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలని , లేకపోతే విద్యార్థుల మద్దతును కూడగట్టి ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి కి ఆర్థిక సహాయం

### ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తండా గ్రామపంచాయతీ పరిధిలోగల నెమలి గుండు తండాకు చెందిన రాంచందర్ నాయక్ కడుపు నొప్పితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామచందర్ నాయక్ ను శుక్రవారం ఐక్యత పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వరప్రసాద్ రెడ్డి పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన 5000 రూపాయలను బాధితునికి అందించారు ఏ మాత్రం అధైర్యం చెందకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. సర్పంచ్ శ్రీను నాయక్, చందర్, శక్రు, పాండన్నా, రాజు, ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య,రమేష్ నాయక్ కొండల్,జగన్ ఉన్నారు

JAC ఆధ్వర్యంలో...
108

## 108వ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు సుద గాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : రాజపేట మండలం పుట్టిమర్తి చౌరస్తాలో రఘునాథపురం నూతన మండలంలో ఏర్పాటను కాంక్షిస్తూ మండల సాధన కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం తెలిపి తన సంపూర్ణ మద్దతు ప్రకటించిన. రాష్ట్ర బిజెపి నాయకులు సుద గాని హరి శంకర్ గౌడ్ ఈ సందర్భంగా హరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ రఘునాథ పురానికి మండలం కావలసిన అన్ని అర్హతలు ఉన్నాయి అని పరిపాలన కేంద్రం లో భాగంగా వెసులుబాటు కోసం ప్రభుత్వం చొరవ తీసుకొని రఘునాధపురాన్ని పరిసరాల గ్రామాలను కలుపుకొని కొత్త మండలంగా ప్రకటించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్ పెంటయ్య గౌడ్ పానుగుంటి శ్రీనివాస్ బాలరెడ్డి రాజాపేట మండల బిజెపి అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## అనాజిపురం టిఆర్ఎస్ అధ్యక్షులు బత్కఅశోక్ ఘనంగా జన్మదిన వేడుకలు

### టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండలం అనాజిపురం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్క అశోక్. జన్మదిన వేడుకలని టిఆర్ఎస్ నాయకుడు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ అశోక్ నిత్యం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పల్లెపాటి రవికుమార్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నారాయణ శ్రీనివాస్ పవన్ అమీర్ పాల్గొన్నారు

## అయ్యప్ప దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దేవాలయంలో సన్నిధిలో అయ్యప్ప స్వామి దేవాలయం అన్నదాన కార్యక్రమం దాత వందనం శేఖర్, రజిని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి లకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం అయ్యప్ప దేవాలయ గురుస్వామి సోమనబోయిన ఐలయ్య గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో స్వాములు చిలువేరు జంగయ్య గురు స్వామి, దూసరి వెంకటేష్ గౌడ్ గురు స్వామి, తెలంగాణ బిక్షం గురుస్వామి, ఏపూరి మహేష్, చిలువేరు బాబు, బొమ్మల రఘు, చిలివేరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను తిట్టినా, బెదిరించినా 50వేల జరిమానా. ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష - సుప్రీం తీర్పు

వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : న్యూఢిల్లీ దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు, పాత్రికేయులను బెదిరించినా, తిట్టినా లేదా కొట్టినా 50 వేల జరిమానా లేదా ఐదేళ్లు కఠిన కారాగార శిక్షకు అర్హులవుతారని దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు నిచ్చింది. ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు తమ వృత్తి పరంగా ఎలాంటి భయాందోళన లకు గురి కాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు, సీనియర్ జర్నలిస్టులు తీర్పును ఆహ్వానిస్తున్నారు. అలాగే రాజకీయ నాయకుల నుంచి ఒకింత రక్షణ ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన్న ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

### ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్సీ

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదరిపల్లి గ్రామస్తులు, కల్వకుర్తి 8వ వార్డు సభ్యులు లక్ష్మీరాంరెడి తండ్రి రాంరెడ్డి చనిపోయిన విషయం తెలుసుకొని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి చెదురుపల్లి గ్రామ బొల్లిగుట్ట తాండ నివాసి, లక్ష్మణ్ నాయక్ మామ నంధ్యా నాయక్ చనిపోయిన విషయం తెలిసి వార మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు తదుపరి చెర్కూర్ గ్రామ పంచాయతీలో నిన్న చనిపోయిన రమేష్ మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణఆర్థిక సహాయం 5,000 అందించి వారి పిల్లల పై చదువులకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. వెల్దండ మండల ముఖ్య నాయకులు మరియు సర్పంచులు పాల్గొన్నారు

## సహదేవ్ చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ సహదేవ్ సముద్రంలో చేప పిల్లలను స్థానిక సర్పంచ్ సంగీతాశ్రీనివాస్ యాదవ్ తో కలిసి చెరువులో చేపలను వదిలిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతరం టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో ఆనంతకోటి వృక్ష మహోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. మరియు వెల్జాల్ గ్రామ ఉప్ప సర్పంచ్ అజిజ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, ఎంపీటీసీ అంబాజీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి,రైతు సమన్వయ కమిటీమండల అధ్యక్షుడు. నర్సింహ, టి ఎస్ ఎస్ ఓ అధ్యక్షుడు. లక్ష్మినివాస్,సర్పంచ్ లు చంద్రయ్య,హైమవతి రామస్వామి,విజయ్ రెడ్డి,రాములు సొసైటీ అధ్యక్షుడు. బాల కిష్టయ్య,వార్డు సభ్యులు ,కో ఆప్షన్ సభ్యులు,అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జడ్పిటిసి,అనురాధ పత్య నాయక్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తెరాస రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్లు జడ్పిటిసి అనురాధపత్య నాయక్ పెళ్లిరోజు సందర్భంగా ఆమనగల్లు లో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తెరాస రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దోనాదుల కుమార్, పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, అప్పం శ్రీను, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, రూపం వెంకట్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఎంగలి బాలకృష్ణ,ఉప్పల రాములు, గుత్తి బాలస్వామి ,దేరంగుల వెంకటేష్ ,వడ్డేమోని శివకుమార్, విటాయ్ పల్లి రమేష్, రమేష్ నాయక్, వరుకుప్పల రాజ శేఖర్,కొండల్, లండం యాదయ్య, బన్నే శేఖర్, అల్లాజి,అబ్బు,సుమన్ నాయక్,గణేష్ నాయక్, గిరి,గణేష్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం, చెదురుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొల్లుగుట్ట తండాకు చెందిన నంద్యా అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది మృతి చెందిన విషయం స్థానిక ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నంద్యా మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఫౌండేషన్ సభ్యుల ద్వారా 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పోచమ్మ గడ్డ సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్, అంజయ్య, వెంకటేష్, జైరాం, దేవేందర్,మురళి,కిషన్, రాజు, లక్ష్మన్, రమేష్ నాయక్ రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సిఐఏలో ఏర్పాటైన ఎంఎస్ఎం మేళాకు తరలివచ్చిన వందలాది పరిశ్రమలు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్26:ఎంఎస్ఎంఈ లు అందిస్తున్న ఉత్పత్తులు,సేవలు భారీ పరిశ్రమలతో సమానంగా ఉన్నాయని డిఆర్డిఓ డైరెక్టర్ జనరల్ బి హెచ్ వి ఎస్ నారాయణమూర్తి అన్నారు.శుక్రవారం చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సంఘం హాల్‌లో రెండు రోజుల వెండర్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి డైరెక్టర్ జనరల్ నారాయణమూర్తి(క్షిపణులు %ఉ% వ్యూహాత్మక వ్యవస్థలు)ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ పథకాలు,వెండర్ రిజిస్ట్రేషన్ విధానాల గురించి అవగాహన పొందడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు గోవింద రెడ్డి విజ్ఞప్తి చేశారు. పి ఎస్ యు లు సమయం ఆలస్యం లేకుండా సమర్థ,అర్హత ఉన్న ఎంఎస్ఎంఈ లందరూ నమోదు చేయాలని సూచించారు. సాంకేతికంగా తమను తాము అప్‌గ్రేడ్ చేసి అత్యుత్తమ నాణ్యత,ధరను అందజేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు వాటిని పొందేందుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించాలని ఆయన కోరారు. టిఐఎఫ్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో దేశాన్ని ఆదరించి కాపాడిన ఎంఎస్ఎంఈ లు దేశానికి వెన్నుముక అని అన్నారు. భారీ పెట్టుబడితో పెద్ద పరిశ్రమలతో పోల్చితే ఎంఎస్ఎంఈ రంగం తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉద్యోగాలను కల్పిస్తుందని,అవి పెట్టే పెట్టుబడులతో సమానంగా ఉద్యోగాలు సృష్టించలేవని ఆయన అన్నారు.ఎం ఎస్ఎంఈ వి డి పి నుండి ప్రయోజనం పొందాలని, పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రాయితీలు, సి ఎఫ్ సి ల స్థాపన,ఉత్పత్తి మార్కెటింగ్ ద్వారా ఎంఎస్ఎంఇ లకు మరింత మద్దతు అందించడం గురించి తెలుసుకోవాలని కూడా కోరారు. వి డి పి లో పాల్గొనే వివిధ పి ఎస్ యు లతో ఇంటరాక్ట్ అవ్వాలని,వాటి రిజిస్ట్రేషన్ విధానాలు,అవసరాల గురించి తెలుసుకోవాలని కోరారు.ముడిసరుకు ధరల పెరుగుదల కారణంగా చేపట్టే పనులకు అదనపు చెల్లింపులను నివారించడానికి ఎంఎస్ఎం ఈ ల నుండి వివిధ ప్రశ్నలకు సమాధానమివ్వడంలో సత్వరమే, జి ఈ ఎం రిజిస్ట్రేషన్ కింద కొంత రాయితీని అందించాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.ఎంఎస్ఎంఈ సెక్టార్ పనితీరులో ప్రమాణాలు లేవని,వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు ప్రభుత్వం సహకరించాలని ఆయన కోరారు.ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ సహకారంతో చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్‌లో సి ఎఫ్ సి ఏర్పాటుకుముందుకు రావాలని అసోసియేషన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.మేళాలో వందలాది పరిశ్రమలు పాల్గొని తమ తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.

WELCOME
VENDOR DEVELOPMENT PROGRAMME

## మతాలువేరైనా మార్గం ఒక్కటే: కప్పాటి పాండురంగారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తామిర్రర్ : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో నగర మాజీ మేయర్ మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుల తీగల కృష్ణారెడ్డి గురుస్వామిని కందుకూరు మండల ఎంపిటీసిల ఫోరం మూల హనుమంత్ రెడ్డి రైతు సమన్వయ రైతు బంధు ఆధ్యక్షుడు గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, విద్యార్థి నాయకుడు శివరామకృష్ణ రెడ్డి సాయికుమార్ తదితరులు కలసి తీగల కృష్ణా రెడ్డిని ఘనంగా సత్కరించారు.అయ్యప్ప మాల విశిష్టత పూజా విధానం మాల ధారన ద్వారా భక్తి చింతన కలిగించటం వంటి దైవభక్తి కార్యక్రమాలు చేసే తీగల కృష్ణా రెడ్డి గురుస్వామి అయ్యప్ప దర్శనానికి 26 వసారి మాలధారణ చేసి అయ్యప్ప సన్నిధాన దర్శనం వెళుతున్న సందర్భంగా వారు ఘనసన్మానం చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత అని దైవ చింతన సామాజిక సేవ ద్వారా జీవితాన్ని పలప్రధం చేసుకోవాలని అలా కాకుండా పాపభీతి లేకుండా జీవితంలో సుఖభోగాలు అనుభవిస్తున్నంత కాలం పరమాత్మ చింతన కలిగి ఉండటం కష్టమే. సాధారణంగా ఆపద సమయాల్లో మాత్రమే భగవంతుడు గుర్తుకొస్తాడు. మానవ జీవితం కష్టసుఖాల సంగమం. ఆపదల్లో ఉన్నప్పుడు కూడ ఈశ్వర చింతన కలిగి ఉండనివారున్నారీ లోకంలో. అట్టివారు అజ్ఞానాంధ కారంలో కొట్టుమిట్టాడుతూ పశుతుల్యంగా జీవితాన్ని గడుపుతుంటారు. వీరు ఎంత కష్టమొచ్చినా ఒక్క క్షణమైనా భగవన్నామోచ్ఛరణ చేయరు. జాతస్య మరణం ధృవమ్ అన్నారు. పుట్టినవాడు గిట్టక తప్పదు. ఈ భూమీద పడ్డ ప్రతి జీవిని మృత్యువు కనిపెట్టుకునే ఉంటుంది. అంచేత మొండికట్టెల్లా కాలాన్ని వ్యర్థంగా గడపకుండా దైవచింతన కలిగి ఉండటం ఎంతైనా అవసరం అని అన్నరు

## పేద ప్రజలకు అండగా నిలిచిన తెరాస పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన లకుముల చెన్నమ్మా ఇటీవల అనారోగ్యం తో మృతి చెందరు ఈ విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ 50kgల బియ్యం అందజేశారు. స్టానిక సర్పంచ్ బాల్ లక్ష్మయ్య, పెద్ద పూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,కొండల్ యాదవ్, తీర్పతయ్య, వరికుప్పల రాజశేఖర్, శివకుమార్, సుమన్ నాయక్, బన్నే శేఖర్,వినోద్ నాయక్,గిరి, గణేష్, శ్రీ ఆదివాసీ, రవి, చింటూ, బాలు, వరప్రసాద్ ఉన్నారు

# విద్య వైద్యం ఉపాధి దేవాలయాల అభివృద్ధికి నిరంతర కృషి

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి ,ఇందిరానగర్ తాండ, కిష్టారాం పల్లి గ్రామాలలోప్రజా ప్రతినిధుల గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆయా గ్రామాలలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ ప్రజల కోరిక మేరకు ఎక్వాయిపల్లి గ్రామంలో పోచమ్మ గుడి స్లాబ్ నిర్మాణానికి, అన్నపూర్ణమ్మ గుడి ఎల్లమ్మ గుడి నిర్మాణాలకు సహకరిస్తామని ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి ఫ్లోరింగ్ వెయిస్తామని,ముస్లిం దర్గా అభివృద్ధికి 50,000, జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో మంచి నీటి ఆర్ ఓ ప్లాంట్ ,ప్రైమరీ స్కూల్లో బెంచీలు, శివ అనే వికలాంగుడికి ఉపాధి కోసం సహకరిస్తామని అదేవిధంగా ఇందిరానగర్ తండాలో ఆంజనేయ గుడి నిర్మాణానికి 2 లక్షల 50 వేలు, కిష్టారాంపల్లి గ్రామంలో ఆంజనేయ గుడి స్లాబ్ వేయిస్తామని మరియు యువకులకు క్రికెట్, వాలీబాల్ కిట్స్ అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగుణ సాయిలు, ఎంపీటీసీ ఉమావతి బుగ్గయ్యగౌడ్, వార్డ్ మెంబర్ లు సరిత రమేష్, వెంకటేష్, చోటు, గ్రామస్థులు యాదయ్య గౌడ్, కర్నాకర్ గౌడ్, మల్లేష్ నాయక్, మజీద్ కమిటీ సదర్ మోహిన్, యాదయ్య, సింహాద్రి, బాలరాజు ,చంద్రయ్య, వేణు గౌరిపల్లి సర్పంచ్ నరేందర్ గౌడ్,రాంనుంతల మాజీ ఎంపీటీసీ పంతు,ఫౌండేషన్ సభ్యులు రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీరాములు, పల్లెచెల్క తాండ ఉపసర్పంచ్ సీతారాం, ఎస్ టి సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ ,మహేష్, రవి నాయక్, రాజు నాయక్ ,దిప్ల , కుమార్ గ్రామ ప్రజలు యువకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ .రమేష్ నాయక్. కొండల్ రాహుల్ సత్యం.తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు పథకం ద్వారా మంజూరు అయిన ఆటోమొబైల్ షాప్.కారును ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన బాలు ఆటోమొబైల్ ను అమనగల్ పట్టణనికి చెందిన వస్పుల రాములు కి దళిత బంధు పథకం ద్వారా మంజూరు అయిన కారును శాసన సభ్యులు జైపాల్ యాదవ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతు దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడి సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, ఏఎంసి చైర్మన్ నాలపురం శ్రీనివాస్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్ రావు, కౌన్సిలర్ సోనా జయరాం నాయక్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ,చుక్క నిరంజన్ గౌడ్ ,జటవత్ రమేష్,తెరాస మైనారిటీ నాయకులు ఖలీల్ నాయకులు ఏనుమల్ల రమేష్, వడ్డేమోని శివకుమార్, కిరణ్, రంజిత్, పూసల భాస్కర్ ,విటాయిపల్లి రమేష్, సాయిలు దేరంగుల వెంకటేష్ ,యాదయ్య రియు కార్యకర్తలు పాల్గొన్నారు

# సపిల్గూడ నుండి ఏవోసి వెళ్లే రోడ్డు మరమత్తులు చేయించాలి: కార్పొరేటర్ శ్రవణ్

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : మల్కాజిగిరి నుండి ఏవో సి మీదుగా సికింద్రాబాద్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మల్కాజ్గిరి డివిజన్ బిజెపి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేసి వాహనదారులను ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని కోరుతూ శుక్రవారం కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ రామకృష్ణ కి వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సఫిల్గూడ నుంచి ఏవో సి సెంటర్ లోకి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారిందని, గర్భిణీ స్త్రీలు, పేషంట్లు, ఉద్యోగస్తులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరారు. అదేవిధంగా మహేంద్ర హిల్స్ మీదుగా ప్రత్యామ్నాయ రోడ్డు వేసే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరం చేయాలని చేసే విధంగా పోరాటం చేయాలని కోరామని తెలిపారు. మల్కాజ్గిరి డివిజన్ లో గౌతమీ స్కూల్ నుండి సరికొండ నర్సింహా రెడ్డి గార్డెన్స్ వరకు నాలా పనులు మంజూరు చెయ్యాలని, సర్దార్ పటేల్ నగర్ లో కలవర్ట్ పనులు ప్రారంభించాలని, మిర్జాలగూడ నుండి లాలాగూడ వెళ్లే రోడ్ మరమ్మతులు చేయాలని కోరుతూ చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్ కి వినతి పత్రం అందజేశారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గుప్తా, శ్రీకాంత్, సంతోష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం

## బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.మణి రత్నం

వార్త మిర్రర్, మల్కాజ్గిరి : తెలంగాణ రాష్ట్రంలో 65 శాతం ఉన్న బీసీలంతా కేవలం ఓటు బ్యాంక్ గా పరిగణించబడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ మణిరత్నం పేర్కొన్నారు.ఈ సందర్భంగా మణిరత్నం మాట్లాడుతూ తెరాస కేసీఆర్ ప్రభుత్వం పదవుల్లో, పార్టీల పదవుల్లో ఓసి సామాజిక వర్గానికి పెద్ద పీట వేసిందన్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులు కూడా ఎక్కువ శాతం ఓసి వర్గానికి ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బీసీల బడ్జెట్ ఎటు పోతుందో, ఇప్పటి వరకు బీసీ కార్పొరేషన్ లు ఏర్పాటు చెయ్యలేదు, డైరెక్టర్ లను నియమించ లేదు, బిసి కమిషన్లో జిల్లాల వారీగా కమీషనర్లు నియమించలేదని ధ్వజమెత్తారు. బీసీలకు కూడా బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బిసిల అభివృద్ధిని ఎందుకు చేస్తాలేరో ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తున్నారు అన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో బిసిలందరు ఒక్క తాటిపైకి వచ్చి ముఖ్యమంత్రి కెసిఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలి అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎక్కువ శాతం ఉన్న బీసీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పార్టీలలో వివిధ హోదాలలో బాధ్యతలు బిసిలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలో బీసీ రిజర్వేడ్ సీట్లు ఉండవని, అయిన తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎమ్మెల్యేగా గెలిచిన కొన్ని నియోజకవర్గాలు ఉన్నాయని, వాటిలో కూడా ఇప్పుడు అన్యాయంగా ప్రధాన పార్టీలు ఓసిలకు కేటాయిస్తున్నారని, ఇప్పటికైనా ప్రధాన పార్టీలు గతంలో బీసీలు గెలిచిన శాసనసభ సీట్లన్నీ కూడా బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడ బీసీల ఓట్ల శాతం ఎక్కువ అని, గతంలో బీసీ నాయకుడు ఎమ్మెల్యే అయ్యాడని కూడా గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో బీసీలకే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీలోకి కష్టపడి పనిచేస్తున్న బీసీలకు టికెట్లు కేటాయించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 25 : తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో మంచపురం రాఘవేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో వెన్నుపూస డ్యామేజ్ అవ్వడంతో మంచానికే పరిమితమయ్యాడు ఈ విషయాన్ని ఐక్యత వాలంటీర్స్ ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైద్య ఖర్చులకు అతనికి 5000 రూపాయలు ఆర్థిక సాయం ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్స్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ భరత్ రెడ్డి మల్లయ్య రమేష్ విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

## ఎమ్మెల్యే ,సితక్క టి పి సి సి సభ్యులు బీర్ల అయిలయ్య,

యాదాద్రి వార్త మిర్రర్ : మదర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి సమక్షంలో యాదగిరిగుట్టలోని గోశాల హాల్లో టీపీసీసీ మెంబర్- ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ములుగు శాసన సభ్యురాలు సీతక్క పాల్గొన్నారు.అనంతరం సితక్క,బీర్ల అయిలయ్య,సంధ్య రెడ్డి కలసి,జ్యోతి ప్రజ్వలన చేసి కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామల మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# పేదల చెంతకు ప్రభుత్వ వైద్యం...మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో బస్తీలలో నివాసముండే నిరుపేదల చెంతకే వైద్యం అందించే చారిత్రక నిర్ణయం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి ఆదేశానుసారం ప్రతి గ్రామంలో బస్తీ దవఖాన ఏర్పాటు లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ పహాడి షరీఫ్ అతి పవిత్రమైన బాబా షర్ఫుద్దీన్ దర్గా సమీపంలో కొత్తపేట్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిరుపేదల చెంతకి ప్రభుత్వ వైద్యం బస్తీ దవఖానలు ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ శారద శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీరామ్ సుధాకర్ కొత్తపేట అధికారి డాక్టర్ ఆదిభ జలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది యూసుఫ్ పటేల్ కైసర్ బాం జలపల్లి మున్సిపాలిటీ తెరాస అధ్యక్షులు ఇక్బాల్ బిన్ కలీఫా వర్కింగ్ ప్రెసిడెంట్ జనార్ధన్ కౌన్సిలర్ షాకుద్దీన్ కో ఆప్షన్ సభ్యులు కృష్ణారెడ్డి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 :నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన కిరణ్ అతని కూతురు ఇద్దరు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో 5,000 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.కిరణ్ కల్వకుర్తి పట్టణంలో ప్రవేట్ పాఠశాలలో టీచర్ గా విధులు నిర్వర్తిస్తున్నరు.కార్యక్రమంలో ప్రవేటు ఉపాధ్యాయులు ఆంటోని, అష్రఫ్, శ్రీనువాసులు, ఎం ఎ ఖాలీల్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్, హసన్, షఫీ, శేఖర్, హరీష్ రెడ్డి,రాజు, తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్‌ని పరిశీలించిన మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలోని 9వ వార్డులోని ప్రధాన రహదారి గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం వైపు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.20. లక్షలతో చేపట్టేన సీసీ రోడ్డు నిర్మాణం పనులను 05/11/2022 నాడు జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ప్రారంభించారు గవర్నమెంట్ హాస్పిటల్ నుండి కే ఆర్ డి ఆర్ జూనియర్ కళాశాల వరకు 9వ వార్డు లో సీసీ రోడ్డు పనులను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ నేనావత్ రాంపాల్ నాయక్ , వైస్ చైర్మన్ శ్రీ భీమనపల్లి దుర్గయ్య మున్సిపల్ కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్ ని పరిశీలించిన మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణంలోని 9వ వార్డులోని ప్రధాన రహదారి గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం వైపు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.20. లక్షలతో చేపట్టేన సీసీ రోడ్డు నిర్మాణం పనులను 05/11/2022 నాడు జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ప్రారంభించారు గవర్నమెంట్ హాస్పిటల్ నుండి కే ఆర్ డి ఆర్ జూనియర్ కళాశాల వరకు 9వ వార్డు లో సీసీ రోడ్డు పనులను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ నేనావత్ రాంపాల్ నాయక్ , వైస్ చైర్మన్ శ్రీ భీమనపల్లి దుర్గయ్య మున్సిపల్ కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

# హస్తినాపురం డివిజన్‌ను అభివృద్ధి చేస్తా: ఎమ్ఎల్ఏ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్... హస్తినాపురం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు గురువారం డివిజన్ పరిధిలోని తుల్జా భవాని నగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ సుజాత నాయక్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిబ్రవరి లోపు ఎస్ ఎన్ డి పి ద్వారా చేపడుతున్న పనులన్నీ తిని పూర్తిచేసే విధంగా అధికారుల ఆదేశించినట్లు తెలిపారు డివిజన్లో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్లను ఆదేశించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజయ్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

# PMR ఎలక్ట్రికల్ హార్డ్ వేర్ షాప్‌ను ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ టాగూర్

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల్ మండలం ఇర్విన్ గ్రామంలో మహేందర్ అనే యువకుడు స్వయంకృషితో ఏర్పాటు చేసిన పిఎంఆర్ ఎలక్ట్రికల్ హార్డ్ వేర్ షాప్ ని జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ టాగూర్ సర్పంచ్ పుష్పలత జంగయ్య చారకొండ సర్పంచ్ విజేందర్ గౌడ్ మాజీ జడ్పీటీసీ రవి తేజ మరియు స్థానిక నాయకుల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్ పుట్టినరోజు వేడుకలు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో యువ నాయకుడు ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్ పుట్టినరోజు వేడుకలు శాసనసభ్యులు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అనురాధ పత్యా నాయక్. అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. ఎంపీపీ అనంతరెడ్డి. టిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్జున్ రావు.టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల నాయకులు ఖలీల్. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమేష్ నాయక్. గజ్జె నిరంజన్ గౌడ్. రూపం వెంకటరెడ్డి .నాగర్ కర్నూలు జిల్లా మాజీ కన్వీనర్ జంతుక కిరణ్. టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు విటాయిపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్ని టిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

### బాబ్రీ చౌక్ వెల్ఫర్ సొసైటీ పున ప్రారంభం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 25 : కోరుట్ల పట్టణం లో 1995 లో నిర్మించబడిన బాబ్రీ చౌక్ వెల్ఫర్ సొసైటీ అనివార్య కారణాల వలన ముందుకు సగలేక పోయింది. ప్రస్తుతం సొసైటీ యువకులు మల్లి దానిని.పున ప్రారంభం చెయ్యడం జరిగింది.కొందరు బయట దేశాలు మరి కొందరు వారి వారి వృత్తి రీత్యా సమయం కేటాయించక పోవడం వలన ఆగి పోయిన సేవలను మల్లి పునరిద్దరించాలనే పట్టుదల కృషి పున ప్రారంభానికి తొలి మెట్టు గా నిలిచింది. గతం లో మహమ్మద్ మొయిజ్ అధ్యక్షతన నడిచిన సొసైటీ ఇప్పుడు అందరి సమ్మతి తో ఏకగ్రీవ పట్టులో అధ్యక్షులు గా మహమ్మద్ అఖిబ్, ఉప అధ్యక్షులుగా మహమ్మద్ రూహాన్. లను నియమించారు సొసైటీ క్యాషియర్ గా ఖిజార్, మాజ్, మరియు సెక్రటరీ గా ముంఫియాత్, మిర్జా, వాజహాత్,అడ్వాయిజరు లు గా జుబేర్, ముఖీద్, జబ్బార్, ఇద్రీస్, ఖదీర్, ఖుర్రం, అయ్యూబ్, సజీద్, ఉజయర్, అబ్దుల్ రహీం, లను నియమించడం జరిగింది. సొసైటీ యువకులు మాట్లాడుతూ అన్ని రంగాల్లో సేవలకు మేము ముందు ఉంటాం సమాజిక సేవలను ఎల్ల వేళలా చేస్తూ అనవసరం అయినా వారికి అండగా ఉంటాం అని అన్నారు మరియు కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### వైయస్సార్ తెలంగాణ పార్టీలో చేరిన ఆకుతోటపల్లి వాసులు

### చీమర్ల అర్జున్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండల్ ఆకుతోటపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ కావాలి బాలయ్య మరియు మాల మొగులయ్య షర్మిల అక్క ప్రజల కోసం చేస్తున్న పోరాటాలు నచ్చి రాజశేఖర్ రెడ్డి బిడ్డకు అండగా నిలవడానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చేరడం జరిగింది

## పరకాలలో ఓటర్ నమోదు కార్యక్రమం

పరకాల : వార్త మిర్రర్ : పరకాల తహసీల్దార్ వారి కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలతో స్థానిక తహసీల్దార్ నాయిని జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ బూత్ పరిశీలన గూర్చి అవగాహన సమావేశంలో డాక్టర్ మణికొండ శీను మాట్లాడుతూ. సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ కమిటి అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, పరకాల మండల డిప్యూటీ తహసీల్దార్ గండి సూర్య ప్రకాష్, ఎలక్షన్ డిటి. విజయశ్రీ, పరకాల మండల ఆర్ఐ. అన్నపూర్ణ, అదనపు ఆర్ఐ. శివ, సీనియర్ అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ రవీందర్ రావు, ఆర్డీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సూదమళ్ళ భద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు పంచగిరి శ్రీనివాస్, బొచ్చు భాస్కర్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊట్ పెల్లి, పెగ్గేర్ల గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 25 : కథలాపూర్ మండల ఊట్ పెల్లి మరియు పెగ్గేర్ల గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను ఆకస్మికంగా సందర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి.ఈ సందర్భంగా లోక బాపు రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్టు రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, అని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపతి కాబట్టి తాను కూడా ఒక రైతు కాబట్టే రైతులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో పండిన వరి ధాన్యం కొనుగోలు విషయం లో చివరి గింజ వరకు కొనుగోలుకు చేస్తుంది రైతులకు భరోసా ను అందించిన లోక బాపు రెడ్డి, వారి వెంట కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వర్దినేని నాగేశ్వర్ రావు, సర్పంచులు జవిడి ప్రతాప్ రెడ్డి, గజ్జల స్వామి, ఎంపిటిసి బాదినేని రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చేల్లపల్లి అంజయ్య ,ఏఎంసి డైరెక్టర్ ఏజీబీ మహేందర్ , ప్యాక్స్ డైరెక్టర్ మార్గం శ్రీను,కథలాపూర్ మండల ఓసీసీ అధ్యక్షులు రొక్కం హరీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కుంటల నరేష్, రాచర్ల రవి తదితరులు ఉన్నారు

### వెల్జల్ గ్రామ సహదేవ సముద్రంలో చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### స్థానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి వార్త మిర్రర్ నవంబర్ 25 : తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామ సహదేవ్ సముద్రంలో చేప పిల్లలను స్థానిక సర్పంచ్ సంగీతాశ్రీనివాస్ యాదవ్ గారితో కలిసి చెరువులో చేపలను వదిలిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతరం టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో ఆనంతకోటి వృక్ష మహోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. మరియు వెల్జల్ గ్రామ ఉప్ప సర్పంచ్ అజిజ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్పీ కో-ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, ఎంపీటీసీ అంబాజీ, PACS వైస్ చైర్మన్ రవి, రైతు సమన్వయ కమిటీమండల అధ్యక్షుడు. నర్సింహ టి ఎస్ ఎస్ ఓ అధ్యక్షుడు లక్ష్మినివాస్ సర్పంచ్ లు చంద్రయ్య హైమవతి రామస్వామి విజయ్ రెడ్డి రాములు సొసైటీ అధ్యక్షుడు బాల కిష్టయ్య వార్డు సభ్యులు కో ఆప్షన్ సభ్యులు,అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సాగర్ రోడ్డుపై భారీ బందోబస్తు నడుమ అక్రమాలు తొలగింపు

తుర్కయాంజల్ వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం నియోజక వర్గం పరిదిలోని తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో రోడ్డును అక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులపై మున్సిపల్ కమీషనర్ యం.ఎన్.ఆర్.జ్యోతి అధ్వరంలో భారీ పోలీస్ బందోబస్తు నడుమ శుక్రవారం ఉదయం చేపట్టిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 పైగా అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. పట్టణ ప్రణాళికఅధికారి దేవనంద్, అదిబట్ల ఇన్స్పెక్టర్ నరేందర్,ఎస్ ఐ లు కృష్ణ, లక్ష్మీనారాయణ, మున్సిపల్ సిబ్బంది , పోలీస్ సిబ్బంది సహకారంతో నిర్మాణాల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన జేసీబీలు, ఇతర వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకున్న అధికారులు.. తొలగించిన నిర్మాణలకు సంబంధించిన సామాగ్రి , రేకులు , పైపులు, రాడ్లు ఇతర సామాగ్రిని అక్కడి నుంచి వాహనాల్లో తీసుకెళ్లారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నారు. పట్టణంలో ప్రధాన రహదారితో పాటు ఇతర రోడ్లలో వ్యాపారులు తమతమ వ్యాపార సంస్థల ముందు రోడ్డుపై 10 నుంచి 12 అడుగుల వరకు ఆక్రమించుకుని, రేకులు వేసుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టారు . దీంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది . తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిని గుర్తించిన సంబంధిత అధికారులు సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు . ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చడం సరికాదు.... కోందరు వ్యాపారులు తమ, తమ వ్యాపారా కేంద్రాల వద్ద అక్రమ నిర్మాణాలు కూల్చకుండా అడ్డుకోనే ప్రయత్నం చేసినప్పటికిని వారి ప్రయత్నాలను పోలిస్ బలగాలు అదుపుచేసారు.అయితే కొందరు వ్యాపారులు తమకు ఎలాంటీ నోటిసులు ఇవ్వకుండా తమ నిర్మణాలు కూల్చివేసినట్లు వారు ఆవేధనను వ్యక్తం చేశారు. ఈ సంఘటనలపై తాము న్యాయ స్థానానికీ వెళ్తామని చెప్పుకొచ్చారు. కాగా , కూల్చివేతల మధ్యన పలువురు వ్యాపారులు మున్సిపల్ సిబ్బందికి అడ్డుకొని నిర్మాణాలు కూల్చివెయ్యకుండా కొద్దిసేపు అడ్డుకున్నారు.వారిన స్థానిక అదిభట్ల సి.ఐ. అద్వర్యంలో పోలీసు స్టేషన్ కు తరలించారు. కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ రోడ్డు ను ఆనుకొని ఉన్న గృహాల యజమానులు కొందరు షెడ్లు వేసి రోడ్డును ఆక్రమించడం తో తరచు ప్రమాదాలకు గురైతునట్లు గుర్తించమన్నారు. వ్యాపారస్తులకు, గృహ యజమానులకు ముందస్తు నోటీసు ఇచ్చి, మార్కింగ్ చేసిన అనంతరం కూల్చివేతలు చేపట్టామన్నారు. కౌన్సిల్ సమావేశంలోనూ సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించినట్టు చెప్పారు. ఇకపై ఎవరైనా రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచుకున్న 30 మంది యువకులు

### ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు : దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 25 వార్తా మిర్రర్ : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పిఏపల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన 30మంది యువకులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.టీఆర్ఎస్ లో చేరిన నాయకులను కార్యకర్తలకు గులాబీ కండువాలను కప్పి రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,పీ ఏ సీ ఏస్ చైర్మన్ వేలుగురి వల్లపు రెడ్డి,అర్వపల్లి నర్సింహా,తోటకురి పరమేష్,ఎంపీటీసీ మద్దిమడుగు కల్లమ్మకర్ణయ్య, మునగాల అంజి రెడ్డి,లచ్చి రెడ్డి,అంతి రెడ్డి,శ్రీను నాయక్,ఎర్ర యాదగిరి,శీలం శేఖర్ రెడ్డి,కదరీ శ్రీను,సుధాకర్ రెడ్డి,రహిమ్, నిరంజన్, చందు నాయక్,తదితరులు పాల్గొన్నారు...

### హరితహారం అనే మహా యజ్ఞం కెసిఆర్ సంకల్పం

### అనాజిపురం టిఆర్ఎస్ అధ్యక్షులు బత్క అశోక్

యాదాద్రి వార్తమిర్రర్ : వాతావరణ కాలుష్యం నుంచి ప్రజలను రక్షించుకోవడానికి భావితరాల భవిష్యత్తు మనుగడను దృష్టిలో పెట్టుకొని హరితహారం అనే మహా యజ్ఞాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని ప్రతి సంవత్సరం హరితహారం లో రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటిస్తున్నారని పచ్చదనం పెంపొం దించడానికి కృషి చేస్తున్నారని హరితహారం లో మొక్కలను నాటడంతో అందరినీ భాగ్యస్వాములను చేయడం గొప్ప ఆలోచనని అన్నారు బత్క అశోక్

### టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ

డిండి నవంబర్ 25 వార్త మిర్రర్ : టీఎస్ యు టి ఎఫ్ నల్గొండ జిల్లా మహాసభలు ఈనెల 27,28న మిర్యాలగూడలో జరగబోయే టీఎస్ యు టి ఎఫ్ నల్గొండ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, జిల్లా కార్యదర్శి ఎల్. సత్యనారాయణకోరారు. శుక్రవారం నాడు చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి ఎల్. సత్యనారాయణ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ మహాసభలను అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి. యాదయ్య, మండల అధ్యక్షులు రామారావు, ఉపాధ్యక్షులు జయరాజు, సుజాత,ప్రధాన కార్యదర్శి నారాజు పవన్, కోశాధికారి వి. శ్రీనయ్య,సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలి

### చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్

చిట్యాల వార్తా మిర్రర్: నల్లగొండ లో ఈ నెల 27వ తేదీ న జరిగే రైతు సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలని చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు జరిగిన రైతు సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించాలని కోరారు. పెద్దయెత్తున జరిపే బహిరంగ సభ కు రైతు సంఘం జాతీయ అధ్యక్షులు డా,అశోక్ ధావలే, ప్రదాన కార్యదర్శి హన్నన్ మెల్లా తోపాటు రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతారని చెప్పారు. అనంతరం బహిరంగ సభ గోడ పత్రికలు రైతు సంఘం మండల నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అరూరి శీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం నాయకులు బీమిడి చంద్రారెడ్డి, యం డి జహంగీర్, కత్తుల యాదయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్స్ ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కారం చేయాలనీ వినతి పత్రం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండల బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గండమల్ల. శ్రీను ఆధ్వర్యంలో పెయింటర్స్ సంఘ బాద్యులు ఈరోజు స్థానిక మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి. చినవెంకట్ రెడ్డి కలిసి మా యొక్క పెయింటర్స్ ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కారం చేయాలనీ వినతి పత్రం ఇచ్చారు, మాకు పని దొరకకుండ బయటి జిల్లాల నుంచి వచ్చి పనిచేస్తిన్నారు వారి వలన మాకు ఉపాధి దొరకడం లేదు, మా సంఘం కోసం సమిష్టి నిర్ణయాలు తీసుకోని ఐక్యంగా ఉండడం కోసం మాకు స్థలం కేటాయించి, మరియు సంక్షేమ పథకాలు వచ్చేలా చేయాలి అని వినతి పత్రం ఇవ్వగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మండలపెయింటర్స్ సంఘం కోరిన విధంగా మీకు కావాల్సినవి, ముక్యంగా సంక్షేమ పథకాలు అందేలా చేస్తాము అన్నిటికి అందుబాటులో ఉంటామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల. లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి. కృష్ణ, బెల్లి. సత్తయ్య, సిలివేరు శేఖర్, జిట్టా. బొందయ్య, జమాండ్ల. శ్రీను రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, గ్రంథాలయ చైర్మన్ దాసరి. నర్సింహా, గండమల్ల. శంకర్, పెయింటర్ సంఘం బాద్యులు బోయ. నర్సింహా, గ్యార. శ్రీను, బోడ. రమేష్, శ్రీకాంత్ మరియు మండల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్

ఇసుకబాయి, వార్త మిర్రర్ నవంబర్ 25 : అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇసుకబాయి గ్రామంలో కన్నె స్వాములు రాకేష్, శివ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డు కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో గురు స్వామి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## రైతులను మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

పరకాల : వార్త మిర్రర్ : పరకాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ. రైతులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసగిస్తున్నారని టీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని తద్వారా టిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయలు లక్ష రుణమాఫీ చేస్తామని ప్రకటించి మూడేళ్లు గడిచిన చేయలేని ఈ అసమర్ధ టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని రైతులకు రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీ రెండింతలు పెరిగిపోయినాయని రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఏకకాలంలో దేశవ్యాప్తంగా రూపాయలు 70 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్కు కట్టుబడి ఉందని కాంగ్రెస్ అధికారంలో వచ్చిన నెల రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇవ్వడం జరిగిందని దానిని నెరవేర్చే విధంగా రాహుల్ గాంధీ ప్రకటించారని టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టి దానిని కార్పొరేట్ కంపెనీకి కట్టబెట్టి చేతులు దులుపుకుందని. దీనివల్ల రైతులు తమ భూములు కనీసం హక్కులు పొందలేని స్థితిలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించిన విధంగా దాని స్థానంలో మెరుగైన రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తామని ప్రకటించాలని కోరుతూ కౌలు రైతులకు కూడా వ్యవసాయ పెట్టుబడి ఇస్తామని కూలీలను కనీస ఉపాధి చూపేందుకు ఉపాధి హామీ పథకం ప్రవేశపెడితే ప్రస్తుతం కూలీలను ఉపాధి వేతనాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పనిచేస్తుందని ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని స్థానిక సంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సర్పంచులకు కనీసం బిల్లులు కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని కాంగ్రెస్ అధికారంలో వస్తేనే సామాన్యులకు మధ్యతరగతి ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు పలుకుతారని మేము ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అని అన్నారు.

---

# సంక్షేమ పథకాలు ఇంటింటికి

### రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శం

### అంగడిపేట గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

పీ. ఏ.పల్లి నవంబర్ 25 వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి అందుతున్నాయి అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం పిఏపల్లి మండలం అంగడిపేట గ్రామంలో "మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.అంగడిపేట గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగు నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన తెలిపారు. రైతు బంధు,రైతు బీమా రైతులకు భరోసా కల్పిస్తుంది అని ఆయన అన్నారు. ఆసరా పథకంతో వృద్ధులకు,వికలాంగులకు ఆత్మగౌరవం పెంచడం జరిగింది అని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, PACS చైర్మన్ వేలుగురి వల్లపు రెడ్డి,అర్వపల్లి నర్సింహా,తోటకురి పరమేష్,ఎంపీటీసీ మద్దిమడుగు కల్లమ్మకర్ణయ్య,ఉప సర్పంచ్ చిత్రయల శేఖర్,మునగాల అంజి రెడ్డి,లచ్చి రెడ్డి,అంతి రెడ్డి,నగేష్,శ్రీను నాయక్,అచ్యుత్,ఎర్ర యాదగిరి, శీలం శేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,రహిమ్,వెంకటయ్య,బోడ్డుపల్లి మహేందర్,యేసు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన దిన్ దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఆల్విన్ కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 25 : 124 డివిజన్ కాలనీ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ దిన్ దయాల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేటర్ నూతనంగా ఎన్నికైన కమిటీ కార్యవర్గ సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎం.కుమార చారి, జనరల్ సెక్రెటరీ టి.సంపత్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పి.రఘు, ట్రెజరర్ ఎం.హేమలత, కల్చరర్ సెక్రెటరీ భీష్మకుమార్, సభ్యులు కృష్ణ గౌడ్, నర్సింగరావు, ప్రసాద్, సోమయ్య గౌడ్, సత్యనారాయణ, సదానంద్, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన హామీలను కేంద్రం అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేయాలి

### (ఎండి, జహంగీర్) సిపిఎం జిల్లా కార్యదర్శి

చౌటుప్పల్ వార్త మిర్రర్: కేంద్రంలో అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని ఈడీ, ఐటి దాడుల పేరుతోటి మరల్చే ప్రయత్నం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రాల విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రం మీద ఈడి పేరుతో ఐటీ పేరుతో దాడులు చేయడం సమంజసం కాదని తెలంగాణలో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే చర్యలకు బిజెపి పాల్పడుతుందని వారు అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేల కొనుగోలు విషయంలో బిజెపి దొల్లతనం బయటపడిందని కక్షతో ఐటీ, ఈడీ దాడులను జరుపుతుందని బిజెపి నాయకుల మాటలు ప్రజల్లో అశాంతిని రేపుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి విధానాలు రాజకీయాల్లో అలజడి సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందని దీనిని ప్రజలు వ్యతిరేకించాలని వారన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర గవర్నర్లను కూడా ఉపయోగించుకోవడం దారుణమని వారన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం విభజన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు సమావేశంలో సమావేశ అధ్యక్షులు దండా అరుణ్ కుమార్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి పాషా మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ నాయకులు గోష్కు, కరుణాకర్ బత్తుల దాసు ఆకుల ధర్మయ్య ఎర్ర ఉషయ్య చికూరి ఈదయ్య ఎండి ఖయ్యూం బత్తుల విప్లవ్ రమేష్ స్వామి కృష్ణ గుణముని ఐలయ్య బొడ్డు అంజిరెడ్డి గుర్రం నరసింహ గంజి రామచంద్రం మల్లేశం అవ్వారిరామేశ్వరి అర్షియా ఎండి రేష్మ అండాలు పాల్గొన్నారు.

## ఎల్లమ్మచెరువులో డ్రోన్ తో దోమల నివారణ మందులు పిచికారి చేయించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఎల్లమ్మ చెరువు , వార్త మిర్రర్ నవంబర్ 25 : 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు దోమల బెడద ఎక్కువగా ఉందని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జి.ఎచ్.ఎం.సి ఎంటోమోలజి సిబ్బందితో కలిసి ఎల్లమ్మచెరువులో డ్రోన్ యంత్రం సహాయంతో దోమల నివారణ మందులు పిచికారి చేయడం జరిగింది. అదేవిధంగా చెరువులో పేరుకున్న గుర్రపు డెక్కను సిబ్బందితో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడిచెత్తా మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాములుగౌడ్, మల్లేష్, ఎంటోమోలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, ఎంటోమోలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ నుండి బీఆర్ఎస్ లో చేరిక ఎమ్మెల్యే కేపి వివేకానంద్

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

సూరారం, వార్త మిర్రర్ నవంబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ కు చెందిన బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎం.అరుణ, గాజులరామారం 125 డివిజన్ కు చెందిన బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత మిశ్రా, జనరల్ సెక్రెటరీ ఎం.భాగ్యలక్ష్మీ, నాయకురాలు రేఖ, మానసలు బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సమక్షంలో ఎమ్మెల్యే నివాసం వద్ద బీజేపీ నుండి బీఆర్ఎస్ లో చేరారు. ఈ మేరకు కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, ఫెరోజ్, ప్రభుదాస్, గండయ్య, అన్నూ, దాస్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి: కె.శివ కుమార్

గండి మైసమ్మ, వార్త మిర్రర్ నవంబర్ 25 : శుక్రవారం గండిమైసమ్మ మండల ఎంఈఓ కార్యాలయంలో ఎం ఆర్ పి రమేష్ కి రాజ్యాంగ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ సమితి కార్యదర్శి కె.శివ కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవం జరుకుంటాము. కానీ దాని ఉదేశం చాలా మందికి తెలియదు అని అన్నారు. నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన రోజు కాబట్టి ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటాము అని గుర్తు చేశారు. రాజ్యాంగం వల్ల నేడు భారత దేశంలో ప్రజలు సమానత్వం, స్వేచ్చ, హక్కులు పొందుతున్నారు అని అన్నారు. కానీ నేడు అవి ప్రమాదంలో పడుతున్నాయి అని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మరియు ప్రవేటు పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం జరపాలని ప్రభుత్వని కోరము అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సుభాష్ నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అసోసియేషన్ సభ్యులు

సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ – సూరారం కాలనీ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అసోసియేషన్ ఎన్నికైన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐకమత్యంగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ముత్యాల ఆంధ్రయ్య, వైస్ ప్రెసిడెంట్ విక్టర్ పాల్, జనరల్ సెక్రటరీ బెత్లేజర్ రాజు, ట్రెజరర్ రవిబాబు, జాయింట్ సెక్రెటరీ శ్రీరాములు రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సువర్ణరాజు అడ్వైజర్ రఫిక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో 16వ సారి కోరుట్ల సేవాదళ్ సభ్యుడు రక్తదానం

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 25 : కోరుట్ల పట్టణంలోని ప్రవీణ్ నర్సింగ్ హెూమ్ లో అయిలపూర్ గ్రామానికి చెందిన రూపేష్ (42) అనే పేషెంట్ కి %ూ% పాజిటివ్ రక్త కణాలు అవసరం అని తెలుపగా కోరుట్ల సేవాదళ్ సభ్యుడు భరత్ తమ రక్త కణాలను.అందించారు.ఇపటివరకు భరత్ 13 సార్లు రక్తం మరియు 3 సార్లు రక్త కణాలు దానం చేయడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తాన్ని దానం చేసిన భరత్ ను కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు, టిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు ,రోగి బంధువులు మరియు హాస్పిటల్ సిబ్బంది అభినందించారు

## దేవరకొండ శ్రీనివాస్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి వివేకానంద్

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుంచి 20 మంది నాయకులను కార్యకర్తలను టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, ఆమనగల్ మున్సిపల్ టిఆర్ఎస్ కన్వినర్ పత్య నాయక్, అర్జున్ రావు, రైతు సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, మున్సిపాలిటీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, కౌన్సిలర్లు రాధమ్మ వెంకటయ్య, సోనా జైరాం, వైస్ ఎంపీపీ అనంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు రమేష్, మండల సీనియర్ నాయకులు, గ్రామాల మరియు మున్సిపల్ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పారా మిలటరీలో సోల్జర్ ఎంపికైన ప్రదీప్‌కు శుభాకాంక్షలు ఎమ్మెల్యే

జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్లకు చెందిన ప్రదీప్ పారా మిలటరీ సోల్జర్ గా ఎంపికైన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రదీప్ కు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు సిద్ధిక్, రెహ్మాన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## ఫాక్స్ సాగర్ చెరువు నుండి కెమికల్ నాలా వరకు నిర్మిస్తున్న పైపులైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

సుభాష్ నగర్, వార్త మిర్రర్ నవంబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ ఫాక్స్ సాగర్ చెరువులో డ్రైనేజీ నీరు చేరకుండా చెరువు నుండి కెమికల్ నాలాకు కలుపుతూ నిర్మిస్తున్న పైప్ లైన్ పనులను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు పైపు లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కృష్ణ చైతన్య, ఇరిగేషన్ ఏఈ రామారావు, ఎస్ఓ ప్రభావతి, నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, భాస్కర్ రెడ్డి, ఇస్మాయిల్, మహిళా నాయకురాలు పద్మజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ జంక్షన్ అభివృద్ధి, సెంటర్ మీడియన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం అయోధ్య నగర్ వద్ద చేపడుతున్న జంక్షన్ అభివృద్ధి పనులను, విమానపురి కాలనీ మెయిన్ రోడ్డులో నిర్మిస్తున్న సెంటర్ మీడియన్ పనులను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కృష్ణ చైతన్య, ఎస్ఓ ప్రభావతి, డిఈఈ భాను చందర్ మరియు నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, సంక్షేమ సంఘం అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, నాయకుడు కొంటు ముకుందం పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం జరగబోతున్న యుద్ధంలో భాగంగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలలో పూర్తి నిర్మాణం జరుగుతుంది అందులో భాగంగానే మండల కన్వీనర్ బోయల స్వామి ఆధ్వర్యంలో పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని నియమించడం జరిగింది పంతంగి గ్రామ శాఖ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడిగా బోయ శ్రావణ్ ఉపాధ్యక్షుడిగా బోయ జోసఫ్ ప్రధాన కార్యదర్శిగా బర్కం పవన్ సహాయ కార్యదర్శి బర్రె సంతోష్ బోయ ప్రకాష్ కార్యదర్శిగా బోయ శివ ప్రచార కార్యదర్శిగా బోయ అఖిల్ చందు తూర్పుంటి వికాస్ అభిలాష్ నూతనంగా ఎన్నుకోబడ్డారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి పాజెక్టుకు ఎంపికైన విద్యార్థులు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 25 : జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్య, వైజ్ఞానిక పర్యావరణం పై పోటీలు నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలకు సంబంధించిన 81 మంది విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించగా కోరుట్లకు చెందిన కేరళ హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన పర్యావరణ పై హాని కలిగించే కారకాలు అనే ప్రదర్శనకు రాష్ట్రస్థాయిలో ఎంపికైందన్నారు. జిల్లాలో మొదటిస్థానం సాధించిన కేరళ విద్యార్థులను శుక్రవారం నాడు జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్, కేరళ హై స్కూల్ చైర్మన్ హాది, కరెస్పాండెంట్ ఎం ఏభారీ, ప్రిన్సిపల్ సిలిని భారీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

### ఎన్టీఆర్ నగర్ కమ్యూనిటీ హాలులో ఉచిత వైద్య శిబిరం సదినియోగం చేసుకోండి


LIONS INTERNATIONAL, District 320B - Z-VII - 2022-23
LIONS CLUB OF HYDERABAD GAJULARAMARAM
LIONS CLUB OF BALANAGAR ELITE
LC HYDERABAD ANNAPURNESHWARY | LC HYDERABAD USHODAYA
MEGA HEALTH CHECKUP CAMP
Date: 25th November 2022 | Time: 8.30 am to 3:00 pm
Near Pochamma Temple, NTR Nagar, Gajularamaram
SERVICES AVAILABLE :

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 25 : శనివారం ఎన్టీఆర్ నగర్ కమ్యూనిటీ హాలులో, పోచమ్మ గుడి దగ్గర,అపోలో హాస్పిటల్ మరియు ఆర్ ఎన్ సి హాస్పిటల్ వారి సౌజన్యంలో ఉచిత వైద్య శిబిరం జరుగుతుంది. బిపి, షుగర్ , గుండెకి సంబంధించిన, ఎముకలకు , మహిళలకు సంబంధంచిన, జనరల్ ఫిజీషియన్, టుడి ఏకో , ఈసీజీ, పరీక్షల తో పాటు స్పెషలిస్ట్ డాక్టర్లు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలజీ, జనరల్ సర్జరీ తదితర విభాగాల్లో పరీక్షలు జరిపి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుంది. వెల్ఫేర్అసోసియేషన్ శ్రీరామ్ నగర్ వెల్ఫేర్అసోసియేషన్ బేకరి గడ్డ వెల్ఫేంఁఅసోసియేషన్ సుభాష్ చంద్రబోస్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తదితరులు

## వాటర్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

గడ్డిఅన్నారం, వార్త మిర్రర్, నవంబర్ 25 : గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాం నగర్ కాలనీలో ఇవాళ స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన కాలనీలో చేపడుతున్న స్ట్రాం వాటర్ డ్రైన్ పనులను జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు.

## అయ్యప్ప మహాపడి పూజలో బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

సూరారం, వార్త మిర్రర్ నవంబర్ 25 : అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహెూత్సవ కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధి శివాలయ నగర్ లో నాగరాజు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, సురేష్ గౌడ్, వారాల మహేష్, కూన మహేష్ గౌడ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంచండి

### టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్

వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : హైదరాబాద్ రాఘవేంద్ర హిల్స్ లో జరిగిన టి ఎస్ ఎస్ ఓ 5వ ఆవిర్భావ దినోత్సవ సభ టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గౌరవనీయులు శ్రీ డాక్టర్ కమలాకర్ శర్మ తో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమలాకర్ శర్మ గారు మాట్లాడుతూ లక్ష్మీనివాస్ చేపట్టిన అన ంత కోటి వృక్ష మహెూత్సవ కార్యక్రమాన్ని ఇలాగే ముందుకు తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆత్మస్థయిర్యం నింపాలని సందర్భంగా అభినందించారు. టి రాష్ట్ర , నియోజకవర్గ , మండల , గ్రామ కమిటీ నాయకులు , టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి ఆర్మీ వెంకటేష్, మీసాల వంశీ, రవి, జానకిరామ్, వెంకట్ , విద్యార్థులు పాల్గొన్నారు

## 92 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంచిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 25 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం దేవకి గార్డెన్లో మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 92 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ నగర్ లో సిసి రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రషీదా ముహమ్మద్ రఫీ

చింతల్, వార్త మిర్రర్ నవంబర్ 25 : 128 చింతల్ డివిజన్లో గల భగత్ సింగ్ నగర్ లో రూపాయలు 14.15 లక్షలతో వేసే సిసి రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రషీదా ముహమ్మద్ రఫీ ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎన్ ఎ సి ఏఈ నాగరాజు,సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లా బక్ష్ గారు, బిఆర్ఎస్ పార్టీ బస్తీ కమిటీ అధ్యక్షులు సామ్రాట్ గారు,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గారు,భూమయ్య గారు,సుభాష్ గారు,బిచుపల్లి రాజు గారు,బాల్ రెడ్డి గారు,జహంగీర్ గారు,సాయి కిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి- కవిత దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 25 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125–గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ నవ యువ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బూసిరెడ్డి మల్లారెడ్డి– కవిత దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ శ్రీ రావుల శేషగిరి మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు.

# మన చుట్టూ జరిగే కథ ఇది

'ఇది జనం సినిమా. మన చుట్టుపక్కల జరిగే కథగా ప్రజల్లో ఆలోచనల్ని రేకెత్తిస్తుంది. నిజాయితీతో చేసిన ఈ ప్రయత్నాన్ని ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నా'అని అన్నారు అల్లరి నరేష్. ఆయన కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. ఏ.ఆర్.మోహన్ దర్శకుడు. ఆనంది కథానాయిక. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా నిర్మించారు. నేడు విడుదల కానుంది. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అల్లరి నరేష్ మాట్లాడుతూ 'వ్యవస్థలోని లోపాల్ని ఎత్తిచూపే కథాంశమిది. మనచుట్టూ ఇలాంటి కథల్ని ఎన్నో చూస్తుంటాం. ప్రస్తుతం ప్రేక్షకులు కథల్లో నవ్యతను ఇష్టపడుతున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే సందేశాత్మక సోషల్‌డ్రామాగా ఈ సినిమాను తీసుకొస్తున్నాం' అని చెప్పారు. 'ఇది సినిమా కాదు. కొందరి బతుకు చిత్రం. హృదయాన్ని కట్టిపడేసే భావోద్వేగాలతో పాటు వినోదం, యాక్షన్ హంగులన్నీ ఉంటాయి' అని దర్శకుడు ఏ.ఆర్.మోహన్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ 'నిర్మాతగా నా తొలి చిత్రమిది. కథను నమ్మి నిజాయితీగా కష్టపడ్డాం. చక్కటి సందేశంతో ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది' అని చెప్పారు.

## కమల్‌హాసన్‌కు స్వల్ప అస్వస్థత

అగ్ర నటుడు కమల్‌హాసన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, దగ్గుతో బాధపడుతున్న ఆయన్ని బుధవారం రాత్రి చెన్నైలోని శ్రీరామచంద్ర మెడికల్ సెంటర్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కమల్‌హాసన్ ఆరోగ్య పరిస్థితిపై గురువారం సాయంత్రం ఆసుపత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ విడుదల చేశాయి. కమల్‌హాసన్‌కు శ్వాస తీసుకోవడంలో ఇబ్బం ది తలెత్తిందని, వెంటనే చికిత్స మొదలుపెట్టామని, ప్రస్తు తం ఆరోగ్యం నిలకడగా ఉం దని డాక్టర్లు తెలిపారు. ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యాక ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కమల్‌హాసన్ 'ఇండియన్-2' షూటింగ్‌తో పాటు తమిళ 'బిగ్‌బాస్' కార్యక్రమాలతో బిజీగా గడుపుతున్నారు. ఈ కారణంగానే అస్వస్థతకు గురయ్యారని అంటున్నారు.

# ట్విస్ట్‌లతో రష్మిక బాలీవుడ్ ప్రయాణం..!

సినీ రంగంలో నటన ఒక్కటే ఉంటే సరిపోదు, అదృష్టం కూడా కలిసి రావాలి. ముఖ్యంగా నటీమణులు విషయంలో ఈ మాటలు బాగా వినిపిస్తుంటాయి. కొంతమంది నటీమణులు ఎన్ని సినిమాలు చేసిన రావాల్సినంత గుర్తింపు రాదు. అదే కొందరి విషయంలో మాత్రం ఒకటీ, రెండు సినిమాలకే విపరీతమైన గుర్తింపు వస్తుంది. అలా అదృష్టాన్ని అరచేతిలో పట్టుకుని వచ్చింది రష్మిక మందన్నా. కన్నడ సినిమా 'కిరాక్ పార్టీ'తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక.. మొదటి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఆ తర్వాత తెలుగులో 'ఛలో', తమిళంలో 'సుల్తాన్'తో ఆయా ఇండస్ట్రీలలో మొదటి సినిమాతోనే కమర్షియల్ సక్సెస్ అందుకుంది. వరుస విజయాలతో దక్షిణాదిన అగ్ర కథానాయికగా కొనసాగుతుంది. ఈ క్రమంలోనే దక్షిణాదిన అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న కథానాయికల లిస్ట్‌లో చేరిపోయింది. అయితే రష్మిక బాలీవుడ్ ప్రయాణం మాత్రం ట్విస్ట్‌లతో సాగిపోతుంది. సౌత్‌లో లభించిన ఆదరణ నార్త్‌లో దక్కడం లేదు. ఇటీవలే ఈమె నటించిన 'గుడ్‌బై' రిలీజై డిజాస్టర్‌గా మిగిలింది. డెబ్యూ సినిమానే బోల్తా కొట్టడంతో రష్మిక తీవ్రంగా నిరాశపడింది. నిజానికి ఈమె డెబ్యూ 'మిస్టర్ మజ్నూ'తో ప్లాన్ చేసుకుంది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించిన ఈ చిత్రం అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది. గతంలోనే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదల పోస్ట్‌పోన్ అవుతూ వచ్చింది. ఈ క్రమంలో 'గుడ్‌బై'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'పుష్ప' సినిమాతో బాలీవుడ్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్నా.. గుడ్‌బైకి మాత్రం ఆ క్రేజ్ ఏ విధంగా కలిసి రాలేదు. రెండవ సినిమాతో అయిన కమర్షియల్ సక్సెస్‌ను సాధించాలని రష్మిక ఎంతో ఆశతో ఎదురు చూసింది. కానీ ఈ సారి కూడా రష్మికకు భారీ షాక్ తగిలింది. మిస్టర్ మజ్నూ చిత్రాన్ని నేరుగా ఓటీటీలోనే రిలీజ్ చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దాంతో రష్మిక ఫుల్ అప్సెట్ అయింది. బాలీవుడ్‌లో నటిగా తన సినీ జీవితాన్ని ఎంతో గ్రాండ్‌గా ప్లాన్ చేసుకున్నా.. విధి తనను వెనక్కు లాగుతూనే ఉంది. ప్రస్తుతం ఈమె ఆశలన్ని 'యానిమల్' పైనే ఉన్నాయి.

## రూ.100 కోట్ల మార్కు దిశగా దృశ్యం 2.. కలెక్షన్ల వివరాలివే

మలయాళ హిట్ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ దృశ్యం ఫ్రాంచైజీ సినిమాలు విడుదలైన అన్ని భాషల్లో ప్రేక్షకాదరణ పొందుతున్నాయి. అజయ్ దేవ్ గన్, శ్రియా శరణ్ కాంబోలో వచ్చిన సినిమా దృశ్యం 2 (%ణతీఱంష్ట్రఝఎ% 2). సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం నవంబర్ 18న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. దృశ్యం 2 మొదటి రోజు మంచి టాక్‌తో బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తాజా కలెక్షన్ల అప్‌డేట్ ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రం 97 కోట్ల మార్కును దాటి.. 100 కోట్ల క్లబ్‌లోకి ఎంటరయ్యే దిశగా ముందుకెళ్తోంది. అయితే రేపు వరుణ్ ధవన్ నటించిన భేడియా విడుదలవుతుండటంతో.. దృశ్యం 2 కలెక్షన్లు ఎలా ఉంటాయనేది చూడాలంటున్నారు ట్రేడ్ పండితులు. అభిషేక్ పాఠక్ (%ూఎష్ట్రఱంష్ట్రవన్రూఫ్ష్ట్రఝన%) దర్శకత్వం వహించిన దృశ్యం 2లో అక్షయ్ ఖన్నా, టబు, రజత్ కపూర్, ఇషితా దత్తా కీలక పాత్రలు పోషించారు. టీ సిరీస్, పనోరమ స్టూడియోస్, వయాకామ్ 18 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి. ఈ చిత్రానికి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందించాడు.

महा सत्संग
स्वामी चिन्मयानंद जी
2ND-3RD OCT 2014

## మలయాళ రీమేక్‌లో నాగార్జున?

కథాంశాల్లో నవ్యతకు పెద్దపీట వేస్తారు అగ్ర కథానాయకుడు నాగార్జున. ఇటీవలే 'ది ఘోస్ట్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నాగార్జున తదుపరి సినిమా ఏమిటన్నది అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం మలయాళ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ 'పోరింజు మరియమ్ జోస్' చిత్రాన్ని నాగార్జున తెలుగులో రీమేక్ చేయబోతున్నారని తెలిసింది. ఇద్దరు స్నేహితుల కథగా రూపొందిన ఈ చిత్రం మూడేళ్ల క్రితం మలయాళంలో విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగు నేటివిటీకి అనుగుణంగా కథలో మార్పు లు చేసి రీమేక్ చేయబోతున్నారని తెలిసింది. ఈ చిత్రం ద్వారా డైలాగ్ రైటర్ ప్రసన్నకుమార్ బెజవాడను దర్శకుడిగా పరిచయం చేయబోతున్నారని సమాచారం. శ్రీనివాస చిట్టూరి నిర్మాణ బాధ్యతల్ని తీసుకుంటారని తెలుస్తున్నది.

## మంజిమా -గౌతమ్ వెడ్డింగ్ డేట్ ఫిక్స్

నాగచైతన్య హీరోగా నటించిన సాహసం శ్వాసగా సాగిపో సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది మలయాళ భామ మంజిమా మోహన్ ఈ బ్యూటీ ఇటీవలే నటుడు గౌతమ్ కార్తీక్ తో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు ప్రకటించి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చింది. కోస్టార్లుగా వీరిద్దరి ప్రయాణం మొదలైంది. అయితే ఈ ఇద్దరు ఎప్పుడు పెండ్లి చేసుకోబోతున్నారనే దానిపై క్లారిటీ వచ్చింది. మీడియాతో చిట్ చాట్ సెషన్‌లో ఈ ఇద్దరు యాక్టర్లు తమ పెండ్లి విషయంపై క్లారిటీ ఇచ్చారు. నవంబర్ 28న చెన్నైలో పెళ్లికి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్టు ప్రకటించారు. కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో వెడ్డింగ్ ఈవెంట్ నిర్వహించేందుకు ప్లాన్ చేసినట్టు తెలిపారు. అంతేకాదు పెండ్లి తర్వాత కూడా తాము సినిమాలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శింబు నటిస్తోన్న పత్తుతల మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నాడు గౌతమ్ కార్తీక్. చివరగా ఎఫ్ఐఆర్ సినిమాలో మెరిసిన మంజిమా మోహన్ తెలుగులో ప్రాజెక్ట్ చేస్తుండగా.. ఈ సినిమాకు సంబంధించి కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.

## 'ఇంద్ర' సినిమా గుర్తుకొచ్చింది

ధర్మ, అమ్ము అభిరామి, చాందిని రావు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రణస్థలి'. పరశు రాం శ్రీనివాస్ దర్శకత్వంలో అనుపమ సూరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 26న విడుదల కానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ విడుదల చేస్తున్నది. బుధవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. అతిథిగా విచ్చేసిన నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'నాకు గురుతుల్యులు విజయ్ పిక్చర్స్ అధినేత వెంటకరత్నంగారి అబ్బాయి విష్ణు ఈ సినిమా ద్వారా చిత్ర నిర్మాణ రంగంలోకి ప్రవేశించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా ట్రైలర్, టీజర్‌లోని కొన్ని సన్నివేశాలు చూస్తుంటే 'ఇంద్ర' చిత్రం గుర్తుకు వచ్చింది' అన్నారు. వినూత్నమైన కాన్సెప్ట్‌తో వాణిజ్య అంశాల కలబోసి ఈ సినిమాను రూపొందించామని, నటీనటులందరూ కొత్తవారైనా అద్భుతమైన అభినయాన్ని కనబరిచారని నిర్మాతలు విష్ణు, జ్యోతి తెలిపారు. రొటీన్ కథలకు భిన్నంగా ఈ సినిమా ఉంటుందని దర్శకుడు పరశురాం చెప్పారు. ఈ చిత్రానికి కెమెరా: జాస్తి బాలాజీ, సంగీతం: కేశవ్ కిరణ్, సమర్పణ: సూరెడ్డి విష్ణుగారి, నిర్మాణ సంస్థ: ఏజే ప్రొడక్షన్స్, దర్శకత్వం: పరశు రాం శ్రీనివాస్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and
Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038